సంచలన దినపత్రిక
# హంస కలం వార్త
PRGI :T/TG/2026/0126/4786/1242
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :33 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-. మంగళవారం 17-02-2026




### భారత వ్యవసాయంపై
## అమెరికా పట్టు సాధిస్తుంది

మోదీ సర్కారుపై రాహుల్ ధ్వజం

ఐదు ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్ నేత

అమెరికా వాణిజ్య ఒప్పందంపై మోదీ సర్కార్‌పై రాహుల్ దాడి

ప్రధాని మోదీకి 5 సూటి ప్రశ్నలు సంధించిన రాహుల్

ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమేనని ఆరోపణ

జీఎం పంటలు, సోయా, పాల రంగాలపై ప్రభావంపై ఆందోళన



భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, మోదీ ప్రభుత్వంపై తన దాడిని మరింత తీవ్రతరం చేశారు. ఈ ఒప్పందం భారత రైతులకు మిగతా 2లో

### భారత్ వేగవంతమైన
## అభివృద్ధికి ఏఐ సమ్మిట్ నిదర్శనం

దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ను నిర్వహిస్తుండటంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు.

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు.



దేశ రాజధాని ఢిల్లీలోని భారత్ మండపంలో 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ను నిర్వహిస్తుండటంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో మిగతా 2లో

### బీసీ రిజర్వేషన్ల చట్టం తర్వాతే పరిషత్ ఎన్నికలు నిర్వహించాలి



- స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధం చేసిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.
- పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అన్యాయం చేసినా.. బీసీలు 57% స్థానాలను దక్కించుకుని సత్తా చాటారన్నారు.
- బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేశ్, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జీ.అనంతయ్య ఆధ్వర్యంలో 14 బీసీ సంఘాల సమావేశం జరిగింది.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధం చేసిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మిగతా 2లో

### ఈ విజయం రాష్ట్ర ఇంటెలిజెన్స్‌కు
## అంకితం ఇస్తున్నాం

కాంగ్రెస్ కుట్రలు చేసింది: బండి సంజయ్

ప్రజా తీర్పుపై కుట్రలు చేస్తే రోడ్లపై తిరగనివ్వం

కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు.

ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు.



కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల తీర్పును పక్కనబెట్టి కాంగ్రెస్ కుట్రలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో అధికారాన్ని మిగతా 2లో

### మంత్రులు, పీసీసీ చీఫ్‌తో
## సీఎం జూమ్ మీటింగ్

పార్టీ గెలుపోటములకు బాధ్యత వహిస్తానని చెప్పేందుకే ఆ వ్యాఖ్యలు చేశా

సీఎం అయ్యేందుకు తనకు లంబాడాలు అండదండలు అందించారని వ్యాఖ్య

మేయర్, డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్, డిప్యూటీ చైర్ పర్సన్ ఎన్నికపై సీఎం దేవంత్‌రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు.

ఇప్పటికే వీటిపై కసరత్తు చేసిన కాంగ్రెస్ పార్టీ.. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైతం కూడా దృష్టి సారించింది.

ఏమాత్రం ఏమరపాటుకు లోనుకాకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర ప్రజలకు తాము పాలకులం కాదని.. సేవకులం మాత్రమేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు.

ఏ దళితుడినైతే ముఖ్యమంత్రి చేస్తానని గత పాలకులు మోసం చేశారో.. ఆ దళితుడిని అధ్యక్షా అని మైక్ అడిగే పరిస్థితి తీసుకొచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. దళితుడు రాష్ట్రాన్ని నడపలేరు.. నేనైతేనే నడుపుతానన్న వాళ్లు అధ్యక్షా అని పిలిచి మైక్ అడిగేలా దళితుడిని పైన కూర్చొబెట్టానని పేర్కొన్నారు.

రాష్ట్రంలో 3.15 కోట్ల మంది పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్నామని.. తాను స్వయంగా ఒక గిరిజనుడి ఇంటికి వెళ్లి సన్న బియ్యంతో భోజనం చేశానని సీఎం రేవంత్ గుర్తుచేసుకున్నారు.



మేయర్, డిప్యూటీ మేయర్, చైర్ పర్సన్, డిప్యూటీ చైర్ పర్సన్ ఎన్నికపై సీఎం రేవంత్‌రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. మున్సిపల్, కార్పొరేషన్‌లకు సంబంధించి చైర్ పర్సన్, డిప్యూటీ చైర్ పర్సన్, మేయర్, డిప్యూటీ మేయర్‌లను ఎన్నుకోనున్నారు. ఇప్పటికే వీటిపై కసరత్తు చేసిన కాంగ్రెస్ పార్టీ.. రేపు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మిగతా 2లో

### కాంగ్రెస్ కుట్రలు సాగనివ్వం.. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం



- క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడంఖాయం అని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు.
- మంచిర్యాల జిల్లా క్యాతంపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది.

క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడంఖాయం అని మిగతా 2లో

### ఛాయా సోమేశ్వరాలయం గురించి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం జరిగింది



- 11-12వ శతాబ్దాలకు చెందిన ఈ దేవాలయాల్లో కనిపించే అద్భుత శిల్పకళ దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించే స్థాయిలో ఉందన్నారు.
- పచ్చల, ఛాయా సోమేశ్వరాలయాన్ని టూరిజం పాయింట్‌గా చేయాలనేదే నా లక్ష్యం
- ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ పట్టణంలోని చారిత్రాత్మక పానగల్ మిగతా 2లో

### హంగ్ మున్సిపాలిటీల కోసం
## కాంగ్రెస్ అరాచకం

34 మున్సిపాలిటీల్లో అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందంటూ విమర్శలు

కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తూ, ప్రలోభాలకు గురిచేస్తోందని కేటీఆర్ ఆరోపణ

సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు.

కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు.

మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు.

కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు.

సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.



రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని మిగతా 2లో

### టర్మ్ లోపు నిజామాబాద్‌లో
## సీన్ రివర్స్ చేస్తా



- కరీంనగర్ మీద ఉన్న ప్రేమ మా మీద ఎందుకు లేదు?
- రేవంత్ ఎందుకు కాపాడుతున్నాడో తెలిపోయింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తుతో ఏర్పడిన నిజామాబాద్ కార్పొరేషన్ పాలక వర్గం పదవి కాలం పూర్తయ్యేలోపు సీన్ రివర్స్ చేసి చూపిస్తామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయి

పూర్తిస్థాయిలో ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ అన్నారు.

మనదేశంలో గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరగానికి కొన్ని గంటల ముందు శామ్ ఆల్ట్‌మన్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం.



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ఒక పూర్తిస్థాయి లీడర్‌గా ఎదిగే సత్తా ఉందని చాట్‌జీపీటీ సృష్టికర్త 'ఓపెన్‌ఏఐ' సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ప్రశంసించారు. మిగతా 2లో

### ఆంక్షలు ఎత్తేస్తే.. డీల్ చేసుకుంటాం.. యూఎస్‌కు ఇరాన్ భారీ ఆఫర్

న్యూక్లియర్ ప్రోగ్రాం విషయంలో కాంప్రమైజ్ అయ్యేందుకు ఇరాన్ అంగీకరించింది.

ఈ విషయంలో యూఎస్‌తో డీల్ చేసుకునేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.



న్యూక్లియర్ ప్రోగ్రాం విషయంలో కాంప్రమైజ్ అయ్యేందుకు ఇరాన్ అంగీకరించింది. ఈ విషయంలో యూఎస్‌తో డీల్ చేసుకునేందుకు కూడా మిగతా 2లో

డైలీ న్యూస్ పేపర్
హంస కలం



## ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయి

అందుకు అవసరమైన వనరులన్నీ భారత్ వద్ద ఉన్నాయని అన్నారు. భారత్‌లో చాట్‌జీపీటీని వారానికి 10 కోట్ల మంది యాక్టివ్ యూజర్లు ఉపయోగిస్తున్నారని, ఇది తమకు ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మార్కెట్ అని ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 16 నుంచి న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రారంభం కానున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక మీడియా కథనంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా తర్వాత భారత్‌లోనే తమకు అత్యధిక యూజర్లు ఉన్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థి యూజర్లు కూడా భారత్ నుంచే ఉన్నారని, శాస్త్రీయ పరిశోధనల కోసం ఉద్దేశించిన 'ప్రిజమ్' అనే ఉచిత టూల్ వినియోగంలో భారత్ ప్రపంచంలో నాలుగో స్థానంలో ఉందని వివరించారు. వచ్చే వారం తాను భారత్‌లో పర్యటించనున్నట్లు ఆల్ట్‌మన్ తెలిపారు. ఏఐని "భారత్‌లోనే, భారత్‌తోనే, భారత్ కోసమే" అభివృద్ధి చేసేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. గతేడాది ఢిల్లీలో తొలి కార్యాలయాన్ని ప్రారంభించామని, ఈ ఏడాది కార్యకలాపాలను మరింత విస్తరించాలని యోచిస్తున్నట్లు చెప్పారు. ఏఐ ప్రయోజనాలను అందరికీ అందించేందుకు ప్రభుత్వంతో కొత్త భాగస్వామ్యాలు కుదుర్చుకునే అవకాశాలు ఉన్నాయని ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా ఏఐని క్షేత్రస్థాయికి చేర్చడానికి 'యాక్సెస్, అడాప్షన్, ఏజెన్సీ' అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. ఇటీవలే నాలుగు భారతీయ నగరాల్లో 200 మందికి పైగా ఎన్జీవో ప్రతినిధులకు చాట్‌జీపీటీ వినియోగంపై శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో ఏఐ లీడర్‌గా ఉండేందుకు భారత్‌కు అన్ని అర్హతలు ఉన్నాయని ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. మనదేశంలో గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరగానికి కొన్ని గంటల ముందు శామ్ ఆల్ట్‌మన్ ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. భారత్‌కు ఉన్నటెక్నాలజీ ప్రతిభ, జాతీయ వ్యూహం, టెక్నాలజీ సామర్థ్యంపై నమ్మకం ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశమైన భారత్ స్వదేశీ నైపుణ్యం ద్వారా ఏఐలో సరైన స్థాయిలో అమలు చేసేందుకు విధానపరమైన ప్రోత్సాహం కలిగి ఉంది. ముఖ్యంగా భారత ప్రభుత్వం ఇండియాఏఐ మిషన్ లక్షలాది మందికి అవసరమైన సాధనంగా మారుతోంది. కంప్యూటర్ సామర్థ్యాన్ని విస్తరించేందుకు, స్టార్టప్‌లకు మద్దతిచ్చేందుకు, హెల్త్‌కేర్, వ్యవసాయం, పబ్లిక్ సర్వీసెస్‌లో యాప్‌లను రూపొందించడంలో విజయవంతమైందని శామ్ ఆల్ట్‌మన్ వివరించారు. ఏఐ టూల్స్‌ను వేగంగా ఉపయోగించడంలో 10 కోట్లకు పైగా యాక్టివ్ యూజర్లతో అమెరికా తర్వాత రెండో స్థానంలో ఉంది. ఈ క్రమంలో భారత్ పూర్తిస్థాయి ఏఐ లీడర్‌గా ఉండటానికి అన్ని అర్హతలను కలిగి ఉంది. ఏఐ ప్రయోజనాలను విస్తరించేందుకు యాక్సెస్, అడాప్షన్, ఏజెన్సీపై పురోగతి అవసరమని శామ్ ఆల్ట్‌మన్ వెల్లడించారు.

## ఆంక్షలు ఎత్తేస్తే.. డీల్ చేసుకుంటాం.. యూఎస్‌కు ఇరాన్ భారీ ఆఫర్

తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. అయితే ఇలా చేయాలంటే తమపై అమెరికా విధించిన ఆంక్షలన్నీ ఎత్తేయాలని షరతు విధించింది. ఇరాన్ డిప్యూటీ ఫారెన్ మినిస్టర్ మజీద్ తఖ్త్ రావాంచీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. దీంతో ఇప్పుడు నిర్ణయం అమెరికా చేతుల్లో ఉందని, వారికి డీల్ కావాలో వద్దో యూఎస్ నిర్ణయించుకోవాలని రావాంచీ అన్నారు. 'వాళ్లలో నిజాయితీ ఉంటే డీల్ జరుగుతుందని నమ్ముతున్నా. ఆంక్షలు ఎత్తేస్తామంటే న్యూక్లియర్ ప్రోగ్రాంపై పరిమితులు విధించేందుకు మా దేశం సిద్ధంగా ఉంది' అని ఆయన స్పష్టంచేశారు. ఈ డీల్‌పై చర్చలను ఇరాన్ సాగదీస్తోందని, ఏ నిర్ణయం తీసుకోవడం లేదని ఇంతకాలం అమెరికా ఆరోపణలు చేసింది. ఇరాన్‌తో డీల్ చేసుకోవడం చాలా కష్టంగా ఉన్నట్లు ఇటీవలే యూఎస్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ మార్కో రూబియో కూడా అన్నారు. ఇరాన్ తాజా ప్రకటనతో ఈ డీల్ జరుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా– ఇరాన్ అణుచర్చల విషయంపై ఇరాన్ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అణుచర్చలకు ఇరాన్ సిద్ధంగా ఉందని ప్రకటించారు. అయితే ఆ విషయంలో బంతి ఇంకా అమెరికా కోర్టులోనే ఉందని అంతర్జాతీయ మీడియాకు తెలిపారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. అణుచర్చల విషయంలో తగ్గకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడంతో పాటు ఇరాన్ సైతం వెనక్కితగ్గేలా కనిపించకపోవడంతో ఏం జరుగుతుందా అనే టెన్షన్ సర్వత్రా నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ శాఖ ఉప ముఖ్యమంత్రి మజీద్ తాక్త్ రావంచీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. బంతి ఇంకా అమెరికా కోర్టులోనే ఉందని తెలిపారు. విదేశాంగ శాఖ మంత్రి మాట్లాడుతూ" అణు కార్యక్రమంపై చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అయితే అమెరికా దానికి సంబంధించిన ఆంక్షల విషయంపై చర్చ జరపాలి. ఆ చర్చలు టేబుల్‌పై ఉండాలి. అదే విధంగా తన వంతు బాధ్యతను నిర్వర్తించకుండానే కొన్ని పనులు చేయాలనే భావనను ఎవరూ అంగీకరించరు" అని ఆయన అన్నారు. అయితే ఈ అంశంపై ఫిబ్రవరి 6న ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రి అబ్బాస్ అరఘ్చి అమెరికా రాయభారి స్టీవ్ విట్‌కాఫ్ చర్చలు జరిపారు. ఈ చర్చలు పరోక్షంగా జరిగాయి, దీనికి ఒమన్లు ??మధ్యవర్తులుగా వ్యవహరించారు. కాగా ప్రస్తుతం అమెరికా, ఇరాన్ మధ్య ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా భారీ విమాన వాహక నౌక 'యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్.ఫోర్డ్' తోపాటు మరికొన్ని యుద్ధ నౌకలను మధ్య ప్రాచ్యానికి తరలిస్తోంది.

## బీసీ రిజర్వేషన్ల చట్టం తర్వాతే పరిషత్ ఎన్నికలు నిర్వహించాలి

రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అన్యాయం చేసినా.. బీసీలు 57% స్థానాలను దక్కించుకుని సత్తా చాటారన్నారు. బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేశ్, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు జీ.అనంతయ్య ఆధ్వర్యంలో ఆదివారం 14 బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు వెలువడ్డాకే పరిషత్ ఎన్నికలకెళ్లాలని, లేకపోతే రాష్ట్రాన్ని అగ్ని గుండంగా మారుస్తామని హెచ్చరించారు. మునిసిపాలిటీ చైర్మన్/చైర్‌పర్సన్, నగర పాలక సంస్థ మేయర్ పదవుల్లో బీసీలకు 50% కేటాయించాలన్నారు. ఇప్పటికీ 64 సార్లు ఢిల్లీకెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి.. బీసీ రిజర్వేషన్లపై ఒక్కసారి కూడా ప్రధాని వద్దకు అఖిలపక్ష బృందాన్ని తీసుకెళ్లలేదని ఆర్.కృష్ణయ్య ఆరోపించారు.

## కాంగ్రెస్ కుట్రలు సాగనివ్వం.. క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా క్యాతంపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడింది. గడువు సమయానికి కౌన్సిలర్లు రాలేదని అధికారులు రేపటికి వాయిదా వేశారు. ఈ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ కుట్రల రాజకీయాలకు వ్యతిరేఖంగా బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి బాల్క సుమన్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు ఇచ్చిన తీర్పును కాలరాసే విధంగా మంత్రి, కాంగ్రెస్ నాయకులలు ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఎవరి ఎన్ని కుట్రలు చేసినా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండాను ఎగురవేస్తామని తేల్చిచెప్పారు.

## టర్మ్ లోపు నిజామాబాద్‌లో సీన్ రివర్స్ చేస్తా

కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తుతో ఏర్పడిన నిజామాబాద్ కార్పొరేషన్ పాలక వర్గం పదవి కాలం పూర్తయ్యేలోపు సీన్ రివర్స్ చేసి చూపిస్తామని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేయర్, డిప్యూటీ మేయర్ టర్మ్ పూర్తి కాకుండానే ఇక్కడ బీజేపీ మేయర్ పీఠం ఎక్కుతారని ఇది నా మాటగా చెబుతున్నానని అన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్‌ను కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం ఒక్కటై బీజేపీని ఓడించాయని స్వల్ప మెజారిటీతో తాము ఇక్కడ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఓడిపోయామన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడారు. ఇక్కడికి అక్బరుద్దీన్ వచ్చి హిందువులకు దూషించినా ఆత్మభిమానాన్ని అంతా చంపుకుని కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో కలిసిపోయిందన్నారు. కాళేశ్వరం, ఈ కార్ రేస్ కేసుల్లో కల్వకుంట్ల కుటుంబాన్ని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారు, ఫోన్ ట్యాపింగ్ కేసు ఆధారాలు, ఫోరెన్సిక్ ల్యాబ్ బిల్డింగ్ ఎందుకు కాలిపోతుంది అనేది ఈ పొత్తులతో అందరికీ అర్థం అవుతుందన్నారు. నిజామాబాద్ లో బీజేపీని ఓడించేందుకు అనైతిక పొత్తుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుడితే ఇందుకు పోలీసులు కూడా సహకరించారని ఆరోపించారు. కొంత మంది పోలీసులు రంగుపులుముకుని వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ కార్పొరేటర్ ను ఎత్తుకెళ్లి కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చేలా పోలీసులు చేశారని ఆరోపించారు. కరీంనగర్‌లో మేయర్ ఓటింగ్‌కు దూరంగా ఉన్న బీఆర్ఎస్ నిజామాబాద్‌లో మాత్రం కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై స్పందిస్తూ బీఆర్ఎస్ కు కరీంనగర్ మీదనే ఎందుకు ప్రేమ ఉంది నిజామాబాద్ పై ఎందుకు లేదో కేటీఆర్ చెప్పాలన్నారు. కేటీఆర్, రేవంత్ రెడ్డిని నార్కో పరీక్షలు నిర్వహిస్తే నిజం చెప్తారేమో అన్నారు.

## ఛాయా సోమేశ్వరాలయం గురించి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం జరిగింది

పచ్చల సోమేశ్వరాలయం, ఛాయా సోమేశ్వరాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయాలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. 11–12వ శతాబ్దాలకు చెందిన ఈ దేవాలయాల్లో కనిపించే అద్భుత శిల్పకళ దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించే స్థాయిలో ఉందన్నారు. ప్రత్యేకంగా ఛాయా సోమేశ్వరాలయం గర్భగుడిలో ఎప్పుడూ ఒకే విధంగా నీడ నిచ్చలంగా ఉండటం విశేషమని, ఇది శిల్పకారుల ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. ఛాయా సోమేశ్వరాలయం గురించి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం జరిగిందని, ఇక్కడికి సుమారు నాలుగు లక్షల మంది పర్యాటకులు వస్తూ ఉంటారని, వారి సౌకర్యాల కోసం ఆలయాలను అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నామని అన్నారు. ఈ చారిత్రక ఆలయాలను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, కేంద్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి యునెస్కో గుర్తింపు పొందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మేయర్ ఎన్నిక అనంతరం పట్టణ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందిస్తామని తెలిపారు. రానున్న నాలుగు మాసాలలో చందనపల్లి డంపింగ్ యార్డ్ తీసేసి వేరే చోటు తీసుకెళ్తామని, నల్లగొండ పట్టణాన్ని గ్రీన్ సిటీగా చేస్తామని, పట్టణం చుట్టూ వెదురు చెట్లను నాటుతామని పట్టణాన్ని సుందరీకరణ చేయడమే తన లక్ష్యం అని అన్నారు.

# మంత్రులు, పీసీసీ చీఫ్‌తో సీఎం జూమ్ మీటింగ్

సైతం కూడా దృష్టి సారించింది. ఏమాత్రం ఏమరపాటుకు లోనుకాకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరిం చాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రధానంగా హంగ్ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జూమ్ మీటింగ్‌లో చర్చించారు. దీనిలో భాగంగా నేతలకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. మొత్తం 116 మున్సిపాలిటీలలో 64 మున్సిపాలిటీలలో స్పష్టమైన మెజారిటీ సాధించింది. రాష్ట్ర ప్రజలకు తాము పాలకులం కాదని.. సేవకులం మాత్రమేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. సేవ చేయడానికే ప్రజలకు తమకు అవకాశం ఇచ్చారని.. అందుకు తగ్గట్లుగా తానెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదన్నారు. కానీ 'నేనే రాజు.. నేనే మంత్రి' అంటూ ఇటీవల తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారన్నారు. ముఖ్యమంత్రిని, మున్సిపల్ మంత్రిని సైతం తానే అయినందున మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపోటములకు తానే బాధ్యత తీసుకుంటానని చెబుతూ ఆ వ్యాఖ్యలు చేశానని వివరణ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఫలితం తన పనితీరుకు గీటురాయి అని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మానవజాతి శాంతి మార్గంలో నడవాలని సంత్ సేవాలాల్ అందరిలో స్ఫూర్తినింపారు. దేశంలోని 15 కోట్ల మంది లంబాడీలకు మార్గదర్శిగా నిలబడ్డారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా జరపడం మా బాధ్యత. సమాజంలో వెనుకబడిన వారిని పాలనలో భాగస్వాములు చేయాలన్నదే నా ఆలోచన. రాష్ట్రంలో ఎస్టీ జనాభా 15 శాతం ఉంటే 30 శాతం పదవులు ఇచ్చాం. నలుగురు మంత్రులు, స్పీకర్ పదవి ఎస్సీ వర్గానికే ఇచ్చామన్నారు. వచ్చే కాలమంతా పేదల కోసమే పనిచేస్తా' అని సీఎం రేవంత్ తెలిపారు.

దళితుడిని స్పీకర్ చేశాం..

ఏ దళితుడినైతే ముఖ్యమంత్రి చేస్తానని గత పాలకులు మోసం చేశారో.. ఆ దళితుడిని అధ్యక్షా అని మైక్ అడిగే పరిస్థితి తీసుకొచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. దళితుడు రాష్ట్రాన్ని నడపలేరు.. నేనైతేనే నడుపుతానన్న వాళ్లు అధ్యక్షా అని పిలిచి మైక్ అడిగేలా దళితుడిని పైన కూర్చొబెట్టానని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య గొప్పతనమని.. అంబేడ్కర్ అందరికీ ఇచ్చిన ఆయుధమన్నారు. 20 ఏళ్లలో అన్ని హోదాలు చూశానని, ఏనాడూ ప్రజలకు దూరం కాలేదన్నారు. తన 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ప్రతి సందర్భంలోనూ లంబాడా సోదరులు అండగా నిలబడ్డారని.. తనకు సీఎం హోదా రావడానికి లంబాడాల అండదండలు ఉన్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 3.15 కోట్ల మంది పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్నామని.. తాను స్వయంగా ఒక గిరిజనుడి ఇంటికి వెళ్లి సన్న బియ్యంతో భోజనం చేశానని సీఎం రేవంత్ గుర్తుచేసుకున్నారు. అలాగే పేదల ఇళ్లకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు. 50 లక్షల మంది పేదల ఇళ్లలకు ఈ పథకం వర్తింపజేస్తున్నామన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి..

గిరిజన విద్యార్థుల్లో స్ఫూర్తినింపేందుకే ఆ వర్గానికి చెందిన అధికారులకు మంచి పోస్టులు ఇచ్చామని సీఎం రేవంత్ చెప్పారు. విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికతో కష్టపడి చదువు కోవాలని సూచించారు. 100 నియోజకవర్గాల్లో రూ. 20 వేల కోట్లతో యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మిస్తున్నామ న్నారు. చదువు లేకపోవడం వల్లే గిరిజనులు పేదరికంలో మిగిలిపోతున్నారని.. చదువే అన్ని హోదాలు తెచ్చి పెడు తుందన్నారు. గిరిజన బిడ్డలు చదువుకోవడానికి ఎలాంటి సౌకర్యాలు కావాలో తనకు చెప్పాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని అధికారులను ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ సభావేదిక నుంచే ప్రకటించారు. ప్రతి తండాలో ప్రభుత్వ పాఠశాల ఉండాలని.. అన్ని తండాల్లోనూ గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించాలని చెప్పారు. అన్ని తండాల్లో మంచినీటి కోసం ట్యాంకులు, సోలార్ పంప్‌సెట్‌లు ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్నా, పెద్ద ఆలయాలన్నింటికీ రోడ్డు సౌకర్యం కల్పించే విధంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నాం. ఆలయాల అభివృద్ధికి, ధర్మపరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మరోసారి తెలియజేస్తూ, ప్రతి ఒక్కరికీ ఆ పరమశివుని అనుగ్రహం కలగాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతూ, ప్రజలందరికీ పవన్ కల్యాణ్ శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్‌తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు. గతంలో తమ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వేలాది మంది గిరిజన యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల భూ హక్కులను కాపాడామని తెలిపారు. మున్సిపల్ పోలింగ్‌లో అధికార కాంగ్రెస్ అక్రమాలకు పాల్పడ్డదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలీసుల అండతో ప్రతిపక్ష బీఆర్ఎస్‌పై దౌర్జన్యాలకు దిగిందని ధ్వజమెత్తారు. ఇప్పుడు హంగ్ ఏర్పడ్డ 34 మున్సిపాలిటీలను దొడ్డిదారిన దక్కించుకొనేందుకు కుట్రలు చేస్తున్నదని నిప్పులు చెరిగారు. బరితెగించి అరాచకపర్వం సాగిస్తున్నదని తూర్పారబట్టారు. 'ఖాకీల దన్నుతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లను ఎత్తుకెళ్తున్నది.. విచ్చలవిడిగా ప్రలోభాలకు గురిచేస్తున్నది.. వారి ఇండ్లకు పోలీసులు, కాంగ్రెస్ గూండాలను పంపి దుర్మార్గాలకు దిగు తున్నది'అని తూర్పారబట్టారు. ఏదేమైనా తాము ఇప్పటికే 15కు పైగా మున్సిపాలిటీలను గెలుచుకున్నామని, హంగ్ ఏర్పడ్డ చాలా చోట్ల గులాబీ జెండాను ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తంచేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాలకు కేటీఆర్ హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హంగ్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ చేస్తున్న దుర్మార్గాలు, కొత్తగూడెంలో సీపీఐ, కాంగ్రెస్ పొత్తు, తాజా రాజకీయ పరిణామాలపై స్పందించారు. ఎవరు కలిసొచ్చినా రాకున్నా సింగరేణి పరిరక్షణ పోరాటాన్ని కొనసాగిస్తామని, కార్మికుల ప్రయోజనాలను కాపాడుతామని, భవిష్యత్తులోనూ ఇదే పంథాలో ముందుకెళ్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. సింగరేణిలో కాంగ్రెస్ దోపిడీకి అడ్డుకట్టవేసేందుకే సీపీఐతో పొత్తును ప్రతిపాదించామని స్పష్టంచేశారు. 'ఇప్పటికే అధికారపార్టీతో సఖ్యత కొనసాగిస్తున్న సీపీఐ కొత్తగూడెం మే యర్ పీఠాన్ని పంచుకోవడంలో పెద్దగా ఆశ్చర్యపోవాల్సింది ఏమీలేదు.. ఆ పార్టీ అనుబంధ సంఘం ఏఐటీయూసీ ఎందుకు అంగీకరించిందో తెలియదు.. దాని వెనుక ఎవరి ఒత్తిళ్లు పనిచేశాయో చెప్పలేను'అంటూ నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి సింగరేణి కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నాయని మండిపడ్డారు. రెండు జాతీయ పార్టీల దుర్మార్గాలకు అడ్డుకట్ట వేసి సంస్థను పరిరక్షించుకుంటామని పునరుద్ఘాటించారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో గిరిజన బిడ్డలకు న్యాయం జరిగిందని కేటీఆర్ వివరించారు. వేలాది మంది గిరిజన బిడ్డలకు సర్పంచులు, వార్డు సభ్యులుగా అవకాశం కల్పించామని చెప్పారు. 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలిచ్చామని పేర్కొన్నారు. ఆదివాసీ యోధుడు కుమ్రంభీం నాయకత్వంలో జరిగిన జల్, జంగల్, జమీన్ పోరాట స్ఫూర్తిని కొనసాగించామని స్పష్టంచేశారు.

## భారత వ్యవసాయంపై అమెరికా పట్టు సాధిస్తుంది

చేసిన ద్రోహమని ఆరోపిస్తూ, ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ఐదు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ వివాదాస్పద ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) పంటలు, సోయా రైతులపై పడే ప్రతికూల ప్రభావాల గురించి రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న రక్షణ కవచాలను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. ఈ ఒప్పందం కేవలం నేటి సమస్య కాదని, భవిష్యత్తులో భారత వ్యవసాయ వ్యవస్థపై మరో దేశానికి దీర్ఘకాలికంగా పట్టును అప్పగించడమేనని ఆయన విమర్శించారు. రైతుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలంటూ రాహుల్ గాంధీ ఈ ఐదు ప్రశ్నలను లేవనెత్తారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేరుతో రైతులకు మోదీ సర్కారు తీవ్ర ద్రోహం తలపెడుతోందని ఆదివారం ఆరోపించారు. ఈ విషయమై ప్రధాని మోదీకి ఆయన పలు ప్రశ్నలు సంధించారు. "ఇంపోర్ట్ డ్రైడ్ డిస్టిలర్స్ గ్రెయిన్ (డీడీజీ) అంటే ఏమిటి? అమెరికాలో మద్యం తయారీ తర్వాత మిగిలే జన్యుపరివర్తిత (జీఎం) మొక్కజొన్న వ్యర్థాలను మన పశువులకు దాణాగా వేస్తారని దాని అర్థమా? అదే జరిగితే మన పాల ఉత్పత్తులు పూర్తిగా అమెరికా వ్యవసాయ రంగంపై ఆధారపడవా? జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే ఆ ప్రభావం మన సోయా రైతులపై పడదా? సోయా ఉత్పత్తుల ధరలు మరింతగా తగ్గితే వారు తట్టుకోగలరా? ఒప్పందంలో అదనపు ఉత్పత్తులనే ప్రస్తావన ఉంది. ముమ్ముందు పప్పు ధాన్యాలు, ఇతర పంటలను కూడా దిగుమతి చేసుకోవాలని అమెరికా మనపై ఒత్తిడి పెంచుతుందని దీనర్థమా? వాణిజ్య అవరోధాలను తొలగించడమంటే ఏమిటి? జీఎం పంటలు, పంటల సేకరణను తగ్గించడం, కనీస మద్దతు ధర, బోనస్‌లు వంటివాటిని తగ్గించడమా? అమెరికా వ్యవసాయోత్పత్తులకు ఒక్కసారిగా తలుపులు తెరిస్తే, ఏటికేడు మరింతగా ఒత్తిడులు పెరుగుతాయి. వాటిని అడ్డుకుంటామా, లేక లొంగిపోతామా? మన సాగు రంగంపై విదేశీ పెత్తనానికి అనుమతిస్తున్నామా?" అని రాహుల్ ప్రశ్నించారు.

1. డీడీజీ (డిస్టిల్లర్స్ డ్రైడ్ గ్రెయిన్) దిగుమతి చేసుకోవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? అంటే, అమెరికా జీఎం మొక్కజొన్నల నుంచి తీసిన ధాన్యాన్ని మన పశువులకు మేపడమేనా? ఇది మన పాల పరిశ్రమను అమెరికా వ్యవసాయ వ్యవస్థతో అనుసంధానం చేయదా?

2. జీఎం సోయా నూనె దిగుమతులకు అనుమతిస్తే.. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న మన సోయా రైతుల పరిస్థితి ఏంటి? మరోసారి ధరల పతనాన్ని వారు ఎలా తట్టుకుంటారు?

3. మీరు చెబుతున్న 'అదనపు ఉత్పత్తులు' జాబితాలో ఏముంటాయి? పప్పుధాన్యాలు, ఇతర సున్నితమైన పంటలను కూడా కాలక్రమేణా అమెరికా దిగుమతులకు తెరవాలనే ఒత్తిడికి ఇది సంకేతమా?

4. 'వాణిజ్యేతర అడ్డంకులు' తొలగించడం అంటే ఏమిటి? జీఎం పంటలపై భారత్ తన వైఖరిని నీరుగార్చాలా? సేకరణను బలహీనపరచాలా? లేదా భవిష్యత్తులో కనీస మద్దతు ధర, బోనస్‌లను నిర్వీర్యం చేయాలా?

5. ఒక్కసారి ఈ తలుపు తెరిస్తే, అది ఏటా మరింత పెద్దది కాకుండా ఎలా నివారిస్తాం? రైతులకు తగిన రక్షణ కవచాలు ఉంటాయా? లేక ప్రతి చర్చలోనూ మరిన్ని పంటలను బేరసారాలకు పెడతారా?

# భారత్ వేగవంతమైన అభివృద్ధికి ఏఐ సమ్మిట్ నిదర్శనం

పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని అన్నారు. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందని చెప్పారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమని ప్రధాని అన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమ్మిట్ మన దేశంలో జరుగుతుండటం గర్వకారణమని చెప్పారు. 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం)' అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల పురోగతి కోసం కృత్రిమ మేథస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ ఏఐ సమ్మిట్‌వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందని ప్రధాని చెప్పారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన లాంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ఇవాల్టి నుంచి 20వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారని తెలిపారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయని చెప్పారు. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతమవుతున్న అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశమని ప్రధాని మోదీ వెల్లడించారు. భారత్ వేగవంతమైన అభివృద్ధికి ఏఐ సమ్మిట్ నిదర్శనమని, ప్రపంచ అభివృద్ధిలో సహకారాన్ని అందించేందుకు భారత్ ముందడుగు వేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం నుంచి శుక్రవారం (ఫిబ్రవరి 20) వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్–2026 జరగనుంది. ఈ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సమ్మిట్‌కు హాజరుకావాల్సిందిగా ప్రపంచ నాయకులను, ప్రతినిధులను, పరిశ్రమల నాయకులను స్వాగతించారు 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే థీమ్‌తో జరుగుతున్న ఈ సమ్మిట్ గురించి ప్రధాని మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల పురోగతి కోసం కృత్రిమ మేథస్సును వినియోగించుకోవడం మన ఉమ్మడి నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇది ప్రగతిశీల భవిష్యత్తును రూపొందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి పేర్కొన్నారు ఈ సమ్మిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తివంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరుగుతుందని ప్రధాని అభిప్రాయపడ్డారు గ్రావీ వీశీఞ ంజూవవఎష్ట్ర. కాగా, శుక్రవారం వరకు ఐదు రోజుల పాటు జరగనున్న ఈ సమ్మిట్‌లో 45 దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారుదేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఏఐ ఇంపాక్ట్ అంతర్జాతీయ సదస్సు జరగనుంది. ఈ సదస్సు సోమవారం సాయంత్రం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సదస్సు ఫలితాలు ప్రగతిశీల, వినూత్నమైన భవిష్యత్తును రూపొందించడంలో సహాయపడతాయని తాను విశ్వసిస్స్త?న్నట్లు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సదస్సు ప్రధాన ఉద్దేశ్యం.. సర్వజన హితాయ, సర్వజన సుఖాయ ( అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అని తెలిపారు. ఈ సదస్సుకు ప్రపంచంలోని వివిధ దేశాధినేతలు, పలు పరిశ్రమల అధిపతులు, పరిశోధకులు, సాంకేతిక ఔత్సాహికులతోపాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కృత్రిమ మేథస్సు(ఏఐ)పై సదస్సు ఆ రోజు అంటే.. సోమవారం సాయంత్రం ప్రారంభం కానుంది. ఈ సదస్సుకు ప్రపంచ నేతలు, ప్రముఖ టెక్ కంపెనీల సీఈఓలు, వేలాది మంది ప్రతినిధులు దేశ రాజధాని న్యూఢిల్లీకి వచ్చారు.

# ఈ విజయం రాష్ట్ర ఇంటెలిజెన్స్‌కు అంకితం ఇస్తున్నాం

దుర్వినియోగం చేసి బీజేపీకి మేయర్ పదవి రాకుండా అడ్డుకుందని మండిపడ్డారు. బీజేపీ బలపడుతున్నందుకే కాంగ్రెస్ భయపడుతోందని అన్నారు. ప్రజల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను కాంగ్రెస్ తట్టుకోలేకపోతోందని పేర్కొన్నారు. తాను ప్రధాని నరేంద్ర మోదీకి మాటిచ్చానని, కరీంనగర్‌లో బీజేపీని గెలిపించి తన హామీని నిలబెట్టుకున్నానని తెలిపారు. కరీంనగర్ ప్రజలు ఎప్పటికీ బీజేపీతోనే ఉంటారని, భవిష్యత్తులో కూడా పార్టీ విజయాలను కొనసాగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా, కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ దక్కించుకుంది. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో ఆ పార్టీ నేత కొలగాని శ్రీనివాస్ మేయర్‌గా ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కూడా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు అనే వ్యక్తి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు. మేయర్ పదవిని సాధించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక పాత్ర పోషించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజా తీర్పుకు వ్యతిరేకంగా కుట్రలు, కుతంత్రాలు చేస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరగనీయబోమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. 'కరీంనగర్ ప్రజలు ప్రేమ, అభిమానంతో మాకు ఓటేశారు. బీజేపీకి మేయర్ పదవి దక్కకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు కుట్రలు చేస్తే కరీంనగర్ నుంచే యుద్ధం ప్రారంభిస్తాం. బీజేపీ కార్యకర్తల దమ్మేంటో.. కరీంనగర్ ప్రజల ఐక్యత ఏంటో మీకు తెలియదు.. అదే ప్రజలను రోడ్డుపైకి తీసుకొస్తాం.. మీ సంగతి చూస్తాం.. మీ బతుకులు బర్బాత్ చేస్తాం.. మిమ్మల్ని రాజకీయ సమాధి చేస్తామ'ని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. శనివారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్‌లో బీజేపీ విజయం సాధించడాన్ని దేశమంతా చూసిందంటూ, తాము చేసే యుద్ధాన్ని కూడా దేశమంతా చూసేలా చేస్తామన్నారు. బీజేపీ అభ్యర్థి మేయర్ కాకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటయ్యాయని ఆరోపించారు. ఆ పార్టీలు ఎన్ని ప్రయత్నాలు చేసినా మేయర్ పదవి బీజేపీదేనని అన్నారు. బీఆర్ఎస్ తమకు మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ కార్పొరేటర్లు చెబుతున్నారని, మీరిద్దరూ (కాంగ్రెస్, బీఆర్ఎస్) కొట్లాడుకోవద్దు.. మేయర్ పదవి తమకు ఇవ్వాలని ఎంఐఎం కోరుతోందని చెప్పారు. ఆ మూడు పార్టీలూ కలిసినా 26 సీట్లు మాత్రమే వస్తే... మేయర్ పదవిని ఎలా సాధిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. కరీంనగర్‌లో బీజేపీ విజయం రాష్ట్ర ఇంటెలిజెన్స్‌కు అంకితమని సంజయ్ ఎద్దేవా చేశారు. 'మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి 13 సీట్లే వస్తాయని రాష్ట్ర ఇంటలిజెన్సు సీఎంకు నివేదిక ఇచ్చిందట. మేయర్ పదవి కోసం గుంటనక్కలన్నీ ఒక్కటయ్యాయి. బీజేపీ సింహం.. సింగిల్ గానే పోటీచేస్తుంద'ని సంజయ్ మీడియాతో చిట్‌చాట్‌లో వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎ?సలకు వాలంటైన్స్ డే శుభాకాంక్షలు. ఆ రెండు పార్టీలతో ఎంఐఎం అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. కాంగటస్రతో సంసారం చేస్తూ బీఆర్ఎస్‌కు కన్ను కొడుతోంద'న్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌పై బీజేపీ పట్టు సాధించింది శనివారం హైదరాబాద్ శివారులోని ఒక రిసార్టులో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు స్వతంత్ర కార్పొరేటర్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్‌కు సంజయ్ కాషాయ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. శుక్రవారం రాత్రి ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఒక ఇండిపెండెంట్, మరో ఏఐఎ?ఫబీ కార్పొరేటర్ సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరి చేరికతో బీజేపీ బలం 34కు చేరింది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిత్యం అబద్ధాలు చెప్పడం అనే కొత్త సంప్రదాయాన్ని రాహుల్ ప్రారంభించాడని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని మండిపడ్డారు. గొంతు చించుకొని గట్టిగా అబద్ధం చెప్పడం, దాన్ని పునరావృతం చేయడం, అబద్ధాన్ని నిజంగా నమ్మించాలని చూడడం రాహుల్ విధానంగా మారిపోయిందని విమర్శించారు. రాహుల్ అబద్ధాల ఫ్యాక్టరీ వెనకున్న అసలు బాగోతాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. యూకే, ఈయూ, అమెరికాలతో కుదుర్చున్న వాణిజ్య ఒప్పందాలతో మన రైతులకు, మత్స్యకారులకు, పాడి పరిశ్రమకు లాభమే తప్ప ఎలాంటి నష్టం ఉండదన్నారు.

డైలీ న్యూస్ పేపర్ హంస కలం

మంగళవారం 17 - 02 - 2026

# హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలని లో



ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ కాలని లో చేపట్టవలసిన, పెండింగ్ లో ఉన్న సేవరేజ్ పైప్ లైన్ పనులను, అలానే చేపట్ట వలసిన పలు అభివృధి పనులను జలమండలి సిబ్బంది, జిహెచ్ఎంసి వీధి దీపాల సిబ్బంది, కాలనీ వాసులతో కలసి పరిశీలించిన తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీ వారి విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారులతో పర్యటించి పాత సెవెరేజ్ లైన్ను మార్చి నూతన సెవెరేజ్ పునర్నించాలని కోరగా, జలమండలి అధికారులతో కలసి చర్చించి, పరిష్కారం చూపి, పనులను వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు చెప్పడం జరిగింది అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు చెప్పడం జరిగినది, అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ నరేంద్ర వారి సిబ్బంది, వీధి దీపాల ఇంచార్జి సుధాకర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శవంతో ఓ కుటుంబం నాలుగు రోజుల క్రితం ఆయన దుర్వాసన రావడంతో పోలీసులకు ఫిర్యాదు

## ప్రత్యేక అంబులెన్స్ లో స్వగ్రామానికి తరలించిన పోలీసులు






ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): కూకట్ పల్లి...శివరాత్రి పండగ రోజున శవంతో ఓ కుటుంబం నాలుగు రోజులుగా గడిపిన హృదయ విదారక ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, కూకట్ పల్లి రామకృష్ణ వీధిలో, సాయి భరద్వాజ్ అపార్ట్మెంట్ లోని ఫ్లాట్ లో అద్దెకు నివాసం ఉంటున్న ఓ కుటుంబం,తమ ఫ్లాట్ లో నాలుగు రోజులుగా శవంతో కలిసి ఉన్న ఘటన కలం కాలం రేపింది ,ఈ ఘటనపై కూకట్ పల్లి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి, ఆంధ్రప్రదేశ్ గోదావరి జిల్లా కైకలూరుకు చెందిన ఓ కుటుంబం గత నలభై ఏళ్ళుగా , ఓ బాక్స్ లో పెట్టుకుని ఉన్నాము అంటూ సమాధానం చెబుతూ లోపల లాక్ చేసుకున్నారు..వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసిన అపార్ట్ మెంట్ వాసులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. దహన సంస్కారాల విషయంలో ఊరికి తీసుకొని వెళ్తామని చెప్పడంతో, ప్రత్యేక అంబులెన్స్ ఏర్పాటు చేసి మృతదేహంతో సహా, కుటుంబ సభ్యులను వారి స్వగ్రామానికి తరలించిన పోలీసులు. మహిళ ఇద్దరు ఆడపిల్లలు,ఒక కొడుకుతో కలిసి నివసిస్తున్నారు,గత శుక్రవారం ఆ మహిళ కూతురు శైలజ (45) అనారోగ్యంతో స్థానిక హాస్పిటల్లో మృతి చెందడంతో, శవాన్ని గత శుక్రవారం అపార్ట్మెంట్ లోని తమ ఫ్లాట్ లోకి తీసుకువెళ్లి డోర్ లాక్ చేసుకుని,నాలుగు రోజులుగా శవంతోనే నే కలిసి ఉన్న కుటుంబసభ్యులు, ఆదివారం ఆ ఇంటి నుండి దుర్వాసన వస్తుండడంతో, స్థానిక అపార్ట్మెంట్ వాసులు వారిని అడగగా,మృత దేహాన్ని ఐస్

# ప్రశాంతంగా మేయర్,చైర్మన్ ల ప్రమాణ స్వీకారం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల జిల్లాలోని 1 నగరపాలక సంస్థ,4 పురపాలక సంఘాలకు జరిగిన ఎన్నికలలో భాగంగా మేయర్,డిప్యూటీ మేయర్, చైర్మన్,వైస్ చైర్మన్ ల ఎంపిక ప్రమాణ స్వీకారం ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఎంపిక ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు జరిగిన ఎన్నికలలో గెలుపొందిన కార్పొరేటర్లతో మంచిర్యాల పట్టణంలోని నగరపాలక సంస్థ కార్యాలయ హాల్ లో ఎన్నికల పరిశీలకులు కె.గంగాధర్,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు,మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మేయర్ గా ధరణి మధుకర్,డిప్యూటీ మేయర్ గా చల్లా రమ్య లను ఎన్నుకున్నారని తెలిపారు.బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,కమిషనర్ సంపత్ ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి చైర్ పర్సన్ గా దావ స్వాతి,వైస్ చైర్ పర్సన్ గా రాగంశెట్టి సత్యనారాయణ లను ఎన్నుకున్నారని తెలిపారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో చెన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం అనంతరం చైర్ పర్సన్ గా పెద్దింటి పద్మ,వైస్ చైర్ పర్సన్ గా నాయకపు వినయ్ లను ఎన్నుకున్నారని తెలిపారు.లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో గెలుపొందిన కౌన్సిలర్లతో లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్ పర్సన్ గా దొంత అంజలి,వైస్ చైర్ పర్సన్ గా మోతుకూరి రాజేశ్వరి లను ఎన్నుకున్నారని తెలిపారు.క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులకు ఎన్నికలు జరగగా సోమవారం రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో ప్రమాణ స్వీకారం,చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ ఎన్నిక ప్రక్రియను ఈ నెల 17వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను జిల్లాలో అధికారుల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.












## సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా కూన వనితా సంతోష్, వైస్ చైర్మన్ గా షేక్ షఫీ హాఫీజ్ ప్రమాణస్వీకారం చేయడం జరిగింది..



## ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా, ఇండిపెండెంట్ అభ్యర్థి అనూష బండారి ఎన్నిక



## ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ గా మెంగ్రె ఆకాష్ (బీఆర్ఎస్) ఎన్నిక

# ఫతే నగర్ లో మహాశివరాత్రి జాగరణ కప్



ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): మహాశివరాత్రి సందర్భంగా ప్రతి ఏడు భగత్ సింగ్ పార్కులో ఉదయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే శివరాత్రి జాగరణ కప్ ఘనంగా నిర్వహించడం జరిగింది. రాత్రి 8 గంటలకు ప్రారంభమైన మ్యాచ్ ఉదయం 7:30 వరకు ముగిసింది మొత్తం 20 టీములు పాల్గొనగా అందులో భాగంగా శివ శంకర్ నగర్ కు చెందిన అర్జున్ టీం విజేతలుగా నిలవడం జరిగింది. విజేతలకు 5000 నగదు బహుమతి గారు రన్నర్పులకు 3000 నగదు అని బహుమతిని అందించి కప్ లను అందచేసిన తాజా మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఈ కార్యక్రమంలో సాయినాథ్ గౌడ్ తేజేశ్వర్ వాక్యతగా శేఖర్గట్ల రోహిత్ రోహన్ పాల్గొన్నారు

# క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు







ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): కూకట్ పల్లి హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు సమిష్టిగా బాలానగర్ డివిజన్లో నిర్వహిస్తున్న ఎం కె ఆర్ క్రికెట్ టోర్నమెంట్ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మొదటి బాల్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కార్పొరేటర్ లు అన్ని డివిజన్ ల నుండి 10 టీం లతో క్రికెట్ మ్యాచులు నిర్వహించడం వలన కార్యకర్తలలో స్నేహపూరిత వాతావరణం నెలకొంటుంది అని అన్నారు.

# కూకట్పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ లో






ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): నందు శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క 287 జయంతి ఉత్సవాల సందర్భంగా సేవాలాల్ నగర్ లో కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ యొక్క సేవలను కొనియాడుతూ ఆయన మార్గంలో అందరం కూడా పయనించి వారి యొక్క ఆశయాలను పాటించాలని అందరు సన్మార్గంలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ జయంతి ఉత్సవాల అధ్యక్షుడు సభావత్ శంకర్ కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు శ్రీమతి పగడాల శిరీష బాబురావు పండాల సతీష్ గౌడ్ సబియా బేగం తూము శ్రావణ్ కుమార్ నియోజకవర్గం కోఆర్డినేటర్ సతీష్ అరోరా డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ అంబటి శ్రీనివాస్ కైలా భీమ్రావు గడ్డం శ్రీనివాస్ యాదయ్య గౌడ్ కృష్ణ లలిత అనిత కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ గా స్వాతి



ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ మనోజ్ సమక్షంలో చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన స్వాతి , రమేష్ చైర్ పర్సన్ గా, వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ ఎన్నికయ్యారు.

# గీతం యూనివర్సిటీకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): 4 వారాల్లో రూ.15 కోట్లు డిపాజిట్ చేయాలని ఆదేశాలు విద్యుత్ బకాయిల కేసులో తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై సుప్రీం నిర్ణయం హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశాలను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన గీతం వీబీసీ , గీతం వర్సిటీ ఒకటేనని ఎస్పీడీసీ వాదనలు గీతం యూనివర్శిటీ రూ.118 కోట్లు బకాయిలు.. విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామంటూ ఎస్పీడీసీ గతంలో నోటీసులు.

# నారాయణపేట గడ్డపై కాషాయ జెండా ఎగరేసి..



ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): మున్సిపల్ చైర్మన్గా శ్రీమతి కొండా శ్వేత,వైస్ చైర్మన్,శ్రీమతి మంజుల ఎన్నికైన గారికి హార్థిక శుభాకాంక్షలు! బొక్క బాల్ రెడ్డి నారాయణపేట జిల్లా

# ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 లోని








ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా నిన్న ప్రత్యేక పూజాలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది. ఉపవాసం ఉన్న భక్తులకు ఆలయాప్రాంగణంలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వారి చేతులమీదుగా అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదలు అందించడం జరిగింది. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్యామల, లింగయ్య, వెంకటేశం గౌడ్, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా,



ఫిబ్రవరి 16 (హంస కలంన్యూస్): సేవాలాల్ నగర్లో నిర్వహించిన ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. సేవాలాల్ ఉత్సవ కమిటీ , సేవాలాల్ నగర్ ప్రజల ఆహ్వానం మేరకు, తాజా మాజీ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ , బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకులుగా నిలిచి, సమాజంలో ఉన్న చెడు ఆచారాలను నిర్మూలించేందుకు కృషి చేశారని, అనవసర ఖర్చులు, వెనుకబడిన పద్ధతులు, అజ్ఞానాన్ని తొలగించి, సమాజంలో సంస్కరణల బాట పట్టించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. ఐక్యత, నైతిక విలువలు, సామాజిక న్యాయం మరియు సమాజ పురోగతిపై ఆయన బోధనలు, నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ చూపించిన సత్సంస్కార మార్గంలో నడుస్తూ, యువత సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బంజారా సమాజం ఐక్యంగా ముందుకు సాగితే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులకు, సేవాలాల్ నగర్ ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఐలయ్య , కృష్ణ యాదవ్, యోగేష్ , సంతోష్ , రవి సేవాలాల్ బస్తీ సభ్యులు పాల్గొన్నారు.

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!



సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్మాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

### ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట వ ు ు ం ద ్ ు క ు జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముల్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వ్మాయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

### నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'

'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

### సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విడల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

### అక్షయ మూర్తి

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

### ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్
### జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%౦% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%౦% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

### తేజోమయం ఆదిత్య హృదయం


శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది

## సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః
## ఏష దేవాసురగణాల్లోకాన్ పాతి గభస్తిభిః

సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్మలను కలిగించువాడు. రశ్మి%౦% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్ముల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%౦% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.


# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.